# కర్నూలు | నంద్యాల వార్త

27 ఫిబ్రవరి 2026 శుక్రవారం పేజీలు 4


## మే 3న నీట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



**నంద్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించనున్న నేషనల్ ఎలిజబులిటి కమ్ ఎంట్రెన్స్ టెస్టు (నీట్-యూజీ) పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపటా్టలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను అదేశించారు. అమరావతి నుంచి నీట్ యూజీ పరీక్షల డైరెక్టర్ జనరల్ ప్రదిప్ సింగ్ కరోలా నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు పాల్గొన్నారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్, డిఈవో జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో 1320 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బస్టాండ్‌సమీపంలోని ప్రభుత్వ హైస్కూల్, టెక్నె జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అఫ్‌లైన్ విధానంలో జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటల తరువాత ఎట్టిపరిస్థితుల్లో కేంద్రాల్లోకి అనుమతి ంచరన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు, అధార్, పాన్, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్సు వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు మరియు పాస్‌పోర్టుసైజు ఫోటో వెంట తెచ్చుకోవలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, తగిన వెలుతురు వంటి మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ అదేశించారు. ఈసందర్భంగా నీట్ యూజీ పరీక్షల డైరెక్టర్ జనరల్ ప్రదిప్‌సింగ్ కరోలా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పరీక్ష నిర్వహణలో నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివే యాలని, అవసరమైతే ఎయిడెడ్ కళాశాలలను కూడ కేంద్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. కేయాటిం చిన సామార్థ్యానికి 10 శాతం అదనంగా సీట్లుఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## టమోటా రైతుల.. కష్టాలు..!

- : భారీగా పడిపోయిన టమోటా ధరలు
- : రోడ్డుపైనే పారేసి వస్తున్న రైతులు
- : పంటను తీయకుండానే పొలంలోనే వదిలేస్తున్న రైతులు..



**పెద్దకడబూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** టమోటాకు ధరలు భారీగా పడిపోవడంతో టమోటా రైతులు గత కొన్ని రోజులుగా తీవ్ర ఆందోళన చెందుతున్నారు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కంటికి రెప్పల కాచుకున్న పంట చేతికి వచ్చిన తర్వాత ఊహించని రీతిలో ధర భారీగా పడిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు ఒకప్పుడు కేజీ టమోటా 250 వరకు పలికిన రోజులు ఉన్నాయి కానీ నేడు టమోటా ధర కేజీ పది రూపాయలకు పడిపోవడంతో కూలి డబ్బులు కూడా రాకపోవడంతో తీసిన టమోటాను మార్కెట్ కు తీసుకుపోకుండా రోడ్డుపైనే పడేసి వస్తున్నారు మరి కొంతమంది రైతులు పంటను తీసి ఏం లాభం అంటూ పొలంలోనే పంటలు తీయకుండా వదిలేశారు టమోటా ధర పెరిగితే పంట తీసి మార్కెట్ కు తీసుకు పోదామని ఎదురుచూస్తున్న గత కొన్ని రోజులుగా టమోటా ధరలు పడిపోతూనే ఉన్నాయి దీంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు మండలంలో రంగాపురం తారాపురం గ్రామాల్లో టమోటా బాగా పండిస్తున్నారు పంట బాగా వచ్చినప్పుడు మార్కెట్లో ధర ఉండదని పంట లేనప్పుడు ధర ఉంటుందని ఎటు చూసినా రైతులకు కష్టాలు తప్పవని పలువురు టమోటా రైతులు వాపోయారు ప్రభుత్వం స్పందించి టమోటా రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు



## కల్తీ నెయ్యి.. గుట్టు రట్టు..!



- : సుమారు 25 కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం
- : పామాయిల్,నెయ్యి గస్సి సిఇసి అనే నెయ్యి ఫ్లేవర్ వినియోగించిన కేటుగాళ్లు
- : అర్బన్ సీఐ విజిలెన్స్ ఇన్స్పెక్టర్,జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఆధ్వర్యంలో దాడులు



**ఆత్మకూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పట్టణంలోని దుద్యాల రోడ్డు పాత ఈద్గా సమీపంలోని ఎరుకల కాలనీలో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారనే రాబడిన సమాచారం మేరకు గురువారం ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ మహేశ్వర్ రెడ్డి,జిల్లా విజిలెన్స్ ఇన్స్పెక్టర్ పవన్ కిషోర్,జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు,ఖాసిం వలి ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించి సుమారు 25 కేజీల మేర నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. 8 కేజీల వరకు నెయ్యి తయారు చేసేందుకు వినియోగిస్తున్న నెయ్యి గసిని స్వాధీనం చేసుకున్నారు.ఈ నెయ్యి కోసం వినియోగించే నెయ్యి గసిని సీల్ వేసి ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ టెస్టుకు తరలించారు. 21 రోజుల్లో ల్యాబ్ నందు దీనికి సంబంధించిన రిపోర్ట్ వచ్చాక సంబంధిత వ్యక్తులపై..

• వివరాలు 2లో

## అప్పుల బాధ తాళలేక.. అన్నదాత ఆత్మహత్య..!



రైతులకు వ్యవసాయ సాగు కష్టసాధ్యంగా మారుతుంది. వ్యవసాయం కోసం పెట్టిన పెట్టుబడులు రాక అన్నదాతలు అలసిపోతున్నారు. దుక్కి నుండి పంట పండించిన పంటను విక్రయం వరకు రైతులకు కష్టాలు తప్పడం లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక మనస్థాపం చెంది రైతులు బలన్మరణాలకు పాల్పడుతున్నారు. వ్యవసాయ సాగు కోసం చేసిన అప్పుల బాధతో మనస్థాపన చెంది రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్యాపిలి మండలంలో గురువారం చోటుచేసుకుంది.



**ప్యాపిలి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగకృష్ణ(37) అనే రైతు అప్పుల బాధలతో మనస్థాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు జలదుర్గం ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం పది లక్షల రూపాయలు అప్పులు చేసినట్లు పేర్కొన్నారు. రుణాలు చెల్లించే మార్గం లేక జీవితంపై విసుగు చెంది ఉరి వేసుకున్నట్లు వివరించారు. మృతునికి భార్య దర్శినేని కలావతి, ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారని పేర్కొన్నారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## రెండు బైక్‌లు ఢీ.. యువకుడు మృతి

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- నుజ్జునుజ్జయిన బైక్‌లు
- కేసు నమోదు చేసిన పోలీసులు





**మంత్రాలయం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గురు వారం జరిగిన రోడ్డు ప్రమా దంలో ఓ యువకుడు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు స్కూటర్‌లు బలంగా ఢీకొట్టడంతో స్కూటర్ (బైక్) లు నుజ్జునుజ్జయ్యాయి. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు... ఎమ్మిగనూరు పట్టణం కామార్తి పరమేశప్ప, జయమ్మల ఏకైక కుమారుడైన కామార్తి చంద్రశేఖర్(27) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా వర్క్ ఫ్రం హోమ్ పని చేస్తున్నాడు. అయితే తన సొంత పని నిమిత్తం స్కూటర్‌పై ఆదోని పట్టణానికి వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి వస్తుండగా మాధవరం గ్రామం డబ్బాల ఫ్యాక్టరీ సమీపంలో అదే గ్రామానికి చెందిన పదో తరగతి చదువుతున్న రంగనాథ్, ఉదయ్‌లు స్కూటర్ పై పాఠశాలకు వెళ్తూ రెండు స్కూటర్‌లు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గరికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం నిమిత్తం వీరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చంద్రశేఖర్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అదేవిధంగా రంగనాథ్, ఉదయ్‌లను వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం పోలీసులు తెలిపారు.

### రెండు కార్లు ఢీ..!

– 8 మందికి గాయాలు

**దేవనకొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** మండలంలోని కప్పట్రాళ్ల స్టేజ్ వద్ద రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో 8 మంది గాయాల పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. దేవనకొండ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామానికి చెందిన ఎర్రం శివనాగిరెడ్డి, ఎర్రం ప్రవీణ్‌రెడ్డి, ఎర్రంగౌతం, ఎర్రం వెన్నెల, ఎర్రం అశ్విన్‌లు కారులో కర్నూలుకు వెళ్తుండగా, కర్నూలుకు చెందిన నారాయణశెట్టి, నీలిమ కారులో పత్తికొండకు వస్తుండగా మార్గమధ్యలో ఈదులదేవరబండ దగ్గర పి.గోపాల్ అనే వ్యక్తిని పత్తికొండకు వెళ్లేందుకు లిఫ్ట్ అడగడంతో ఎక్కించుకున్నారు. వీరు ప్రయాణిస్తున్న కార్లు కప్పట్రాళ్ల స్టేజ్ వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎర్రం శివనాగిరెడ్డి, ఎర్రం ప్రవీణ్‌రెడ్డి, ఎర్రం గౌతం, ఎర్రం వెన్నెలకు స్వల్పగాయాలు కాగా, ఎర్రం అశ్విన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు దేవనకొండ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పునర్వికశ్రీకి.. పునర్జన్మ..!

- : ప్రభుత్వం, దాతల సహకారంతో ..రూ. 16 కోట్ల ఇంజెక్షన్ కోసం సాయం.. !
- : ప్రభుత్వానికి ప్రజలకు తలవంచి నమస్కారములు





**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** అరుదైన వ్యాధితో పోరాడుతున్న ఓ చిన్నారిని కాపాడుకునేందుకు దాతలు ముందుకు వచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వెన్నెముక కండరాల క్షీణత (స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీ) ఎస్ఎంఎ టైప్ 1 అనే భయంకరమైన వ్యాధితో బాధ పడుతున్న తన కూతురిని రక్షించుకోవడానికి ఒక జంట చేసిన పోరాటం ఫలించింది. పూర్తి వివరాల్లోకి వెలితే వెల్దుర్తి మండలం లో సాధారణ కుటుంబంలో సురేష్ కుమార్ బార్బర్ షాప్ లో పనిచేస్తూ, పుష్పావతి గృహిణిగా జీవనం సాగిస్తున్న వారికి ఒక బాబు, ఒక పాప పేరు పునర్వికశ్రీ పాప పుట్టిందని ఆనందపడ్డారు. కానీ ఆ ఆనందం ఐదు నెలల వరకే ఉంది. అంతా సజావుగానే సాగింది, అయితే ఆమె మెడ నిలపలేక పోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షలు నిర్వ హించిన వైద్యులు ఆమెకు ఎస్ఎంఏ టైప్ 1 ఉన్నట్లు నిర్ధారించారు. ఈ వ్యాధి చికిత్స కోసం వాడే జోల్గెన్స్మా అనే ఇంజెక్షన్ ధర సుమారు రూ.16 కోట్లు ఉంటుందని వైద్యులు తెలిపారు. మధ్యతరగతి కుటుం బానికి చెందిన ఈ దంపతులు ఒక్కసారిగా కంగారు పడ్డారు.అంత పెద్ద మొత్తాన్ని భరించలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సమాజం మా పాపకు దారి చూపకపోతే అనే ధైర్యంతో ఒక అడుగు ముందుకు వేశారు. దీంతో వారు సోషల్ మీడియా ద్వారా ప్రజల సహాయాన్ని కోరారు.సోషల్ మీడియా, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ గురు వంటి క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్‌లు మరియు ప్రాథమిక మాధ్యమాలలో ప్రచురించడం ద్వారా ఈ విషయం ప్రజల్లోకి వెళ్ళింది. రూపాయి నుంచి లక్షల వరకు దాతలు తమ వంతు సాయం అందించారు. ప్రభుత్వం మరియు సామాన్య ప్రజలు కలిసి చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన నిధులను సమకూర్చారు.ఈ సందర్భంలో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మాత్యులు టీ.జీ. భరత్ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పాప తల్లిదండ్రులకు ఎంతో భరోసా ఇచ్చారని తల్లిదండ్రులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి 50 లక్షలు నిధులు విడుదల అయ్యేలా చేశారని, అలాగే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 6 కోట్లను ఏర్పాటు చేసేలా బాధ్యతను తీసుకున్నానని తెలపడంతో పాప ఆరోగ్యము బాగుపడేలా ఉందని తల్లిదండ్రులు, కృతజ్ఞతలు తెలిపారు త్వరలో హైదరాబాదులో పునర్వికశ్రీ కి ఇంజక్షన్ వేయటం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ చిన్నారి తల్లి ఆరోగ్యంగా తిరిగి వస్తుందని వారు ఆనందం వ్యక్తం చేశారు పునర్వికశ్రీ తల్లి మాట్లాడుతూ.. "మా పాపకు మళ్ళీ కొత్త జీవితాన్ని ప్రసాదించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. రూపాయి పంపిన వారైనా, లక్ష పంపిన వారైనా మాకు దేవుడితో సమానం" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తండ్రి మాట్లాడుతూ.. "ఈ రోజుల్లో కూడా సమాజంలో మానవత్వం..

• వివరాలు 2లో

## బంగారు కుటుంబాలకు మార్గదర్శుల.. మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

- అవసరమైన సౌకర్యాలను గుర్తించి సమగ్ర సహాయం అందించాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనను లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ-4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమాని న్ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. గురువారం విజయవాడ నుండి స్వర్ణాంధ్ర, జీరో పావర్టీ, పీ-4 ప్రోగ్రామ్ కీ ఫెర్ఫార్మెన్స్ ఇంటికేటర్స్ (కెపిఎల్ఎస్) తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత ్వ ఆర్థిక అండ్ ప్రణాళికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పీయూష్ కుమార్ విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈకాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి, సీపీవో ఓబులేసు, నోడల్ అధికారులు, నియోజకవర్గ విజన్‌ప్లాన్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు స్వర్ణాంధ్ర, జీరో పావర్టీ, పీ-4 కార్యక్రమంలో జిల్లాను ముందం జలో నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కీపెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రతినెలా సమీక్షలు నిర్వహిస్తు లక్ష్యసాధనకు కట్టుబడి ఉన్నామని ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు 44,079 బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. ఈకుటుంబాలకు మార్గదర్శులను నియమించి వారిని త్వరితగతిన మ్యాపింగ్ చేయాలని అదేశించారు. బంగారు కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని మార్గ దర్శుల ద్వారా సమర్థవంతంగా అందించాల న్నారు. ఉత్తమ సేవలు అందించిన మార్గదర్శు లను వివరాలను మార్చి మొదటివారంలోపు సమర్పించాలని నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బందిని అదేశించారు. జిల్లాలో సుమారు 70 వేల ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకురావడంలో వ్యవసాయశాఖ కీలకపాత్ర పోషించిందని అభినందించారు. ఈమండలాల్లో ఆదాయం పెంపునకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని నియోజకవర్గ విజన్ ప్లాన్‌యూనిట్ సిబ్బందిని అదేశించారు. పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పురోగతి ఈ మూడు అంశాలను సమన్వయంతో అమలుచేస్తు జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## నందికోల ఉత్సవం.. బసవేశ్వర రథోత్సవం..!



**జంపాపురం(కోసిగి), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** నందికోల సేవతో ఉత్సవంగా ప్రదర్శించి స్వామి వారికి భక్తులు చాటుకున్న ఉత్సవమే బసవేశ్వర స్వామి రథోత్సవం..జంపాపురం బసవేశ్వర స్వామి రథోత్సవం గురువారం సాయంత్రం వైభవంగా జరిగింది..మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామికి అర్చకులు ఈశ్వరయ్య స్వామి, సిద్ద రామయ్య స్వామి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. తెల్లవారుజాము 3 గంటల నుండి 6 గంటల వరకు రుద్రాభిషేకం, 6గంటల నుండి 6.30గంటల వరకు మహా మంగళ హారతి, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు స్వామి వారి రథోత్సవం నిర్వహించారు..ముందుగా సంప్రదాయ బద్దంగా రాంపురం గ్రామం నుండి తెచ్చిన తమలాపాకులతో బసవేశ్వరుడికి ఆకుపూజ చేసి నైవేద్యం అర్పించిన అనంతరం భక్తులు స్వామి వారిని రథంలో ప్రతిష్టించి భక్తి శ్రద్దలతో ముందుకు లాగారు.. అంతేకాక దేవుని పూనకంతో స్వామిజీ ప్రవచనాలు పలికారు..ఈ సందర్భంగా మహిళలు కలశాలు, కాగడాలతో హారతులు ఇవ్వగా, స్వామి వారికి జేజేలు పలుకుతుండగా రథాన్ని లాగి యధాస్థానంలో ఉంచారు. రథం ముందు భక్తులు చేసిన నందికోల సేవ అలరించింది..ముఖ్యంగా నందీశ్వరస్వామి వేషాధారణ పలువురిని ఆకర్షించింది.. అనంతరం ఆనవాయితి ప్రకారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పెద్దలు, గ్రామ మేటీల ఆధ్వర్యంలో మేళా తాళాలతో ప్రత్యేక గుడిలోకి తీసుకెళ్లారు..ఈ రథోత్సవానికి అశేషంగా ఇతర రాష్ట్రాల ప్రజలు, భక్తులుహాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.. ఈ జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు.కాగా.. రథోత్సవంలో ఎలాంటి తోపులాటలు జరగకుండా రాజకీయ నాయకులు ఉదయం, మధ్యాహ్నం వేళలో ్లనే స్వామి వారిని దర్శించుకుని వెళ్లడంతో రథోత్సవం ప్రశాంతంగాజరిగింది..



## హత్య కేసులో.. నలుగురు అరెస్టు..!

: కత్తులు, కర్రలతో దాడి చేసి వ్యక్తి హ ఆటో, రెండు కత్తులు, పంచ్ స్వాధీనం



**కర్నూలు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నలుగురు ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫిబ్రవరి 22 రాత్రి సుమారు 10 గంటల సమయంలో పాత బస్ స్టాండ్‌లోని అనిల్ బార్ సమీపంలో పిర్యాదుదారు బాబాయి విజయ్ మరియు ముద్దాయిల మధ్య మద్యం విషయంలో గొడవ చోటుచేసుకుంది. ఈ వివాదం తీవ్రరూపం దాల్చడంతో నలుగురు ముద్దాయిలు ఖండెరీ ప్రాంతంలోని ఐటీఐ కాలేజీ సమీపానికి ఆటోలో వెళ్లి పిర్యాదుదారు మారుతి మరియు విజయ్‌పై కత్తులు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటన విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లిన అమరచింతల మనోహర్‌పై ముద్దాయిలు దాడి చేసి, ఎడమ మెడ భాగంలో కత్తితో పొడిచినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మనోహర్‌ను కుటుంబ సభ్యులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పిర్యాదుదారుకు కూడా గాయాలు అయ్యాయి. కేసు దర్యాప్తులో భాగంగా ఫిబ్రవరి 25 సాయంత్రం కర్నూలు డీఎస్పీ జె.బాబు ప్రసాద్ నేతృత్వంలో సీఐ పార్థసారథి, ఎస్ఐ చంద్ర, ఎస్ఐ ఖాన్ మరియు సిబ్బంది జోహారపురం కరెంట్ సబ్ స్టేషన్ సమీపంలో నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఒక ఆటో, రక్తపు మరకలు ఉన్న రెండు కత్తులు, ఒక పంచ్ స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అనంతరం ముద్దాయిలను కోర్టులో హాజరు పరచినట్లు పోలీసులు తెలిపారు.



# గో పరాక్..గో పరాక్..

: ఘనంగా శ్రీ గురు సుబ్బారుధా స్వామి రథోత్సవం.. : అలరించిన గొరవయ్యల నాట్య విన్యాసం..





**కోసిగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** సాయంసంధ్య వేళ ఉదయభానుడు పడమటి కనుమల్లో కనుమరుగవుతుండగా ఆధ్యాత్మికంతో గురు సుబ్బారుధా రథం కదులు తుండగా ఈ రథం లాగేందుకు భక్తులు పోటీపడి గో పరాక్..గో పరాక్ అంటూ నినాదాల మధ్య శ్రీగురు సుబ్బారుధా స్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది.. మండల కేంద్రమైన కోసిగిలోని రంగప్పగట్టు వద్ద వెలసిన శ్రీ గురు సుబ్బారుధా స్వామి 63వ రథోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది.. ముందుగా స్వామి వారిని పల్లకిలో మోసుకెళ్లి సమీపంలోని పొలాల్లోఉన్న పెండేకంటి ఆంజనేయు స్వామి గుడి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి పూజలు, నైవేద్యాలు నిర్వహించి తిరిగి రథోత్సవ ప్రాంగణంకు చేర్చారు.. అనంతరం సాయంకాలం వంద మీటర్ల వరకు రథాన్ని భక్తులు భక్తి శ్రద్దలతో లాగి యదాస్థానంలో ఉంచారు.. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదానం చేసారు..రథంకు ముందు గొరవయ్యలు సందడి చేసారు.. దేవరగట్టులో జరిగే మాళమల్లేశ్వర స్వామికి జరిగే రథోత్సవం మాదిరిగానే ఈ రథోత్సవం మాదిరిగా జరిగింది.. రథం లాగే సమయంలో గో పరాక్ అంటూ భక్తులు చేసిన నినాదాలు మిన్నంటాయి..కోసిగి కొండల నడుమ జన సందోహం మధ్య పొలాలల్లో ఈ రథోత్సవం జరగడం విశేషం.. ఈ రథోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.. అంతేకాక సిఐ మంజునాథ్ నేతృత్వంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మఠం చంద్రయ్య, బొంబాయి దయాతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## గడివేములలో మార్మోగిన జై శ్రీరామ్ నినాదం...

– అభయాంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ – అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గడివేముల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** నంద్యాల-నందికొట్కూరు ప్రధాన రహదారిలోని గడివేముల సమీపంలోని పొలిమేర చింతమాను సమీపంలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజను గురువారం నిర్వహించారు. భక్తుల సహకారంతో అభయాంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. భూమిపూజ కార్యక్రమంలో భక్తులు జై శ్రీరామ్ జై ఆంజనేయస్వామి అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. త్వరలోనే విగ్రహ ఏర్పాటు చేసి ప్రతిష్ట కార్యక్రమం చేపడతామని నిర్వాహకులు పోతం విజయ్‌కుమార్‌రెడ్డి, మంజుల వెంకటరమణ, కురువ శివసాయి, అమరనాథ్‌రెడ్డిలు తెలిపారు.

## శ్రీ రవీంద్రభారతి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**గడివేముల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** గడివేములలోని శ్రీ రవీంద్రభారతి పాఠశాలను గురువారం ఎంఈఓ-1 సుబ్బరామిరెడ్డి తన ప్యానల్ ఉపాధ్యాయ బృందం రమణారెడ్డి, రాంబాబురెడ్డి, తిరుపతి, రాజేష్‌యాదవ్‌తో కలిసి తనిఖీ చేశారు. పలు రికార్డులను, అసైన్‌మెంట్ బుక్స్, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, జీపీఎల్‌ఎస్ తదితర వాటిని పరిశీలించారు. పాఠశాల హెచ్‌ఎం వంశీకృష్ణకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది హిదయతుల్లా, మల్లికార్జున పాఠశాల యాజమాన్యం సుబ్బరాయుడు, రాఘవేంద్ర, సీతారామ్, పాఠశాల హెచ్‌ఎం వంశీకృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వేలం పాటలు

**గడివేముల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ మూలపెద్దమ్మ ఆలయంలో గురువారంనాడు తలనీలాలు పోగు చేసుకునే హక్కు (ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒక నెలకు గానూ)కై ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో టి.హనుమంతరావు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఇందులో రూ.1.92 లక్షలు ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. గత సంవత్సరం రూ.1.70 లక్షలు ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.20 వేలు అదనంగా ఆదాయం పెరిగిందని ఆలయ ఈవో హనుమంతరావు, తనిఖీ అధికారి పి.హరిచంద్రారెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ దేశం రమణారెడ్డి తెలిపారు. అలాగే హుండీ లెక్కించగా రూ.3,58,220 ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టి.హనుమంతరావు, తనిఖీ అధికారి పి.హరిచంద్రరెడ్డి, ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి, ధర్మకర్తలు టి.రమేష్‌బాబు, పక్కిరయ్య, అర్చకులు పాల్గొన్నారు.

## పశువులకు ఆరోగ్యపరీక్షలు తప్పక చేయించుకోవాలి

– ఏడీఏ మనోరంజన్ ప్రతాప్



**రుద్రవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నల్లమల అడవితీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలు తమ పశువులకు ఆరోగ్యపరీక్షలు తప్పక చేయించు కోవాలని ఏడీఏ డా.మనోరంజన్ ప్రతాప్‌తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అటవీశాక డిప్యూటి డైరెక్టర్ అనురాగ్‌మీనా అదేశాలతో చలమరెంజ్ అధికారి ఉదయదీప్ మరియు పెద్దకంబలూరు ఫారెస్టు సెక్షన్ అధికారి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో చలమరేంజ్ పరిధిలోని శ్రీరంగాపురం, పెద్ద కంబలూరు గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈవైద్యశిబిరంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డా.మనోరంజన్ ప్రతాప్ సిబ్బందితో కలిసి గ్రామాల్లో పశువైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దకంబలూరు ఫారెస్టు సెక్షన్ అఫీసర్ కిశోర్‌కుమార్ పర్యావరణ సమతుల్యత సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అడవుల పెంపకం వల్ల మంచి అక్సిజన్ లభించి మానవ అయుర్ధాయం పెరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో వున్న పశువులు మేతకై అటవీప్రాంతాల్లో సంచరించి అక్కడక్కడ తిరగడం వల్ల వీటికి ఏదైనా జబ్బులుంటే అడవి జంతువులకు కూడ సోకే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమకు సంబంధించి పశువులన్నింటికి తగు ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ వైద్యశిబిరంలో ఫారెస్టు బీట్ అఫీసర్ రామరావు తదితర పశువైద్యసిబ్బంది సచివాలయ ఏహెచ్‌ఏ కొండయ్య పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఏక్ శ్రేష్ట భారత్

– ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు



**రుద్రవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రుద్రవరం మండలం తువ్వపల్లెసమీపంలోని ఆదర్శ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈకార్యక్రమాన్ని దివాకర్, అబిబా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసదస్సు పంజాబి భాష, తెలుగు భాషలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. భాషల మధ్య ఉన్న సంస్కృతిక భాష వైవిద్యాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈకార్య క్రమంలో 6, 7, 8, 9 తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే స్కూల్ చైర్మన్ ప్రసాద్ పాల్గొన్నట్లు తెలిపారు.

## ఉరుసు ఏర్పాట్లు పరిశీలన



**చాగలమర్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దవంగలి గ్రామంలో అత్యంత మహిమానిత్వ హజరత్ శ్రీదస్తగిరిస్వామి ఉరుసు మహోత్సవాల సందర్భంగా ఏర్పాట్లను ఆళ్లగడ్డ రూరల్ సిఐ బివి రమణ గురువారం పరిశీలించారు. ఉరుసు ఏర్పాట్ల గురించి కమిటీ సభ్యులతో చర్చించారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ ఉరుసు మహోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఉరుసు సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మార్చి 1 గంధం, 2 ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## యూనిక్ ఐడి నమోదు తప్పనిసరి



**చాగలమర్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** పొలం కలిగిన ప్రతిరైతు తప్పనిసరిగా యూనిక్ ఐడి నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజి తెలిపారు. గురువారం ఆయన మాటా ్లడుతూ యూనిక్ ఐడి ఉన్న రైతులకు మాత్రమే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇతర ప్రభుత్వ పథకాలు పొందడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఫిబ్రవరి 28 లోపు పొలం ఉన్న ప్రతిరైతు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఇప్పటి వరకు 6,992 మంది రైతులు 11 అంకెల యూనిక్ ఐడిని నమోదు చేసుకున్నారన్నారు. ఈఐడి నమోదు కొరకు అధార్‌కార్డు, భూమి పట్టాదారు పాసు బుక్కు, మొబైల్ నంబర్‌తో అయా రైతు సేవాకేంద్రాల్లో సంప్రదించాలన్నారు.

## మహానందిలో ప్రముఖుల పూజలు



**మహానంది, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. గురువారం లోకాయుక్త జడ్జీ రజని విజయవాడ సివిల్ సీనియర్ జడ్జి అనురాధ, సత్యసాయి జిల్లా పెనుగొండ, శ్రీకైలాస ఆశ్రమం బ్రహ్మానందశాస్త్రీ, వారి శిష్యులు వేర్వేరుగా పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద వేదపండితులు రవిశంకర్ అవధాని నాగేశ్వరశర్మ, హనుమంతు శర్మ, పరిచారకుల ధర్మతేజ సూపరింటెండెంట్ నీలకంటేశ్వర్‌రాజు, తహశీల్దార్ రమాదేవిలు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితుల వేదాశీర్వచనం మధ్య కండువాతో సన్మానించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ ్య, ఆర్ఐ సుబ్బారావు, విఆర్‌వో సురేంద్రనాధ్‌రెడ్డి, పూజారులు జనార్ధన్‌శర్మ, ప్రకాశం శర్మ తదితరులు ఉనా ్నరు.

## మహిళా భద్రతపై మహిళలకు అవగాహన



**నంద్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం జావళి సూచనలతో నంద్యాల పట్టణంలోని ఎన్‌జివో కాలనీ నందు గురురాఘవేంద్ర మహిళల వసతి గృహం నందు మహిళా భద్రతపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర ్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశాల మహిళా భద్రతకు సంబంధించిన వసతి గృహంలో సమస్యలపై చర్చించడంతో పాటు ప్రవేశ నిష్క్రమణ మార్గాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు వాటి పర్యవేక్షణ మరియు పరిసర ప్రాంతాల్లో లైటింగ్, మహిళల భద్రత ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సైబర్ క్రైమ్ సోషల్ మీడియా దుర్వినియోగం, అన్‌లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృమైన అవగాహన కల్పించారు. అనంతరం ముఖ్యమైన టోల్ ఫ్రీ నంబర్ల గురించి వివరిస్తు మహిళా వేదింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్ 1930, చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), మాధవద్రవ్యాల నియంత్రణ 1972 టోల్‌ఫ్రీ నంబర్ల గురించి వివరించారు.

## సామాజిక తనిఖీలో రూ.58,596లు రికవరీ

– డ్వామా పీడీ సూర్యనారాయణ



**రుద్రవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకంలో జరిగిన పనులపై చేపట్టిన సామాజిక తనికీ ప్రజావేధికంలో రూ.58,596లు రికవరీకి అదేశించడం జరిగిందని డ్వామా పీడీ సూర్యనారయణ తెలిపారు. గురవారం స్థానిక ఉపాధి హామి పథక కార్యాలయ అవరణలో సామాజీక తనిఖీ ప్రజావేధికను నిర్వహించారు. ఈసందర్భంగా డ్వామా పీడీ సూర్యనారాయణ తెలిపిన వివరాల మేరకు 01-04-2024 నుంచి 31-03-2025 సంవత్సరానికి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామి పథకంలో చేసిన వివిధ పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో వెలువడిన అంశాలను నివేదిక రూపంలో మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను వివరించారు. ఇందులోభాగంగా ఉపాధిహామి పథకంలో మండలంలో జరిగిన పనులకు సంబంధించి రూ.58,596లు రికవరీ చేసేందుకు అదేశించడం జరిగిందన్నారు. ఇందుమొత్తంలో రూ.38,400లు పెనాల్టీగా వేయడం జరిగిందన్నారు. జిల్లా విజిలెన్స్ అధికారి పరమేశ్వరుడు, విజిలెన్స అసిస్టెంట్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడివో భాగ్యలక్ష్మీ, ఏపీవో గౌరిబాయి, ప్రతాప్, పిఆర్‌ఏఈ కమాల్‌సాహేబ్, ఈసీ సుబ్బన్న, హౌసింగ్ ఏఈ నాగరాజు, పలువురు టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఎఫ్‌ఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అభియాన్ 2.0 రికార్డుల పరిశీలన

– నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్ ఇషిత చంద్ర

**హొళగుంద, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, అంగనన్‌ఆడీ సెంటర్లను గురువారం ఎంపీడీఓ విజయలలిత ఆధ్వర్యంలో నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్ ఇషిత చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ కో ఆర్డినేటర్ రవిశంకర్ నేపథ్యంలో ఆయా బ్లాక్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, పశువైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్ ఇసిత చంద్ర మాట్లాడుతూ సంపూర్ణ అభియాన్ 2.0కు సంబంధించిన రికార్డులను, కేపీఐ సూచికలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలల అంగనన్‌ఆడీ సెంటర్లు కచ్చితంగా పారిశుద్ధం లేకుండా, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యాలు, అక్కడ ఎదురవుతున్న సవాళ్లపై ఆమె వారిని వివరాలు అడిగి తెలుసకుఉన్ననరు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సుధారాణి, కబీర్‌సాబ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిబారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాంనీలా, హౌసింగ్ ఏఈ రవివర్మ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు బిందుమాధవి, న్యూటన్, సీమెచ్‌ఓ చంద్రశేఖర , వైద్య సిబ్బంది, ఏబీపీ కో ఆర్డినేటర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కల్తీ నెయ్యి.. గుట్టు రట్టు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చర్యలు తీసుకునే అవకాశం అని అన్నారు ఆత్మకూరు పట్టణంలో కల్తీ నెయ్యి గుట్టురట్టు చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు కల్తి నెయ్యిపై త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడించే విధంగా చొరవ తీసుకుంటామని సంబంధించిన విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ అధికారులు మీడియా సమక్షంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అగ్రికల్చర్ అధికారి విశ్వనాథ్ పాల్గొన్నారు

## పునర్వికశ్రీకి.. పునర్జన్మ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** బతికే ఉందని ఈ సంఘటన నిరూపించింది. ఎవరికైనా ఆపద వస్తే పది మంది ఉన్నారనే ధైర్యం మాకు కలిగింది. రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు, అలాగే మా శ్రేయోభిలాషులు సౌజన్య రాజకుమారి మరియు సామాజిక మాధ్యమాలలో ఉన్న ప్రతి ఒక్కరూ మా పాపని అక్కున చేర్చుకొని మాకు ఎంతగానో ధైర్యాన్ని ఇచ్చి మా పాపకు పునర్జన్మ ఇచ్చారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మా పాపలాగే ఇబ్బంది పడుతున్న మిగతా పిల్లలకు కూడా ప్రజలు ఇలాగే సహాయం చేయాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.అయితే ఈ సంఘటన సామాజిక మాధ్యమాల శక్తిని మరియు ప్రజల ఐకమత్యాన్ని మరోసారి చాటిచెప్పిందనీ. పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## తాగునీళ్లు ఇవ్వండి సారో..

– మండల పరిషత్ కార్యాలయం ముందు దళిత మహిళలు బైఠాయింపు



**నందవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారిన అధికారుల పనితీరు మారలేదు అధికారంలో ఉన్న ప్రతి ప్రభుత్వం గ్రామ గ్రామానికి తాగునీరు వ్యవస్థ ఇంటింటికి అందిస్తామని వాగ్దానాలు చేస్తునే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ జలసిరి కింద ఇంటింటికి తాగునీటి కొళాయి అందిస్తామన్నారు. గ్రామాల్లో తాగునీటిని అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమయింది. మండల పరిధిలోని ఇంబరాపురం గ్రామ ంలో తాగునీరు లేక దళిత మహిళలు నందవరం మండల పరిషత్ కార్యాలయాల చుట్టు వలసబాట పట్టారు. తాగునీటి కోసం సుమారు రెండు గంటల పాటు తాగునీరు ఇవ్వండి సారు అని మహిళలు బైఠాయించారు. గురువారం మండల పరిషత్‌అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా మాకు మాత్రం తాగునీటి సమస్య తీరడం లేదని వాపోయారు. కొంతమంది నాయకులు ఎన్నికల్లో మాత్రం మేం అధికారంలోకి రాగానే తక్షణమే మీ దళిత కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని తీర అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సమస్యపై దృష్టిసారించి వెంటనే తాగునీటిని అందించాలని మహిళలు కోరారు. ఈకార్యక్రమంలో మాల సరస్వతి, మాల మారెమ్మ, మాల హనుమక్క, మాల ఈరమ్మ, మాల ఉరుకుందమ్మ, మాల గిడ్డయ్య, మాల జ్యోతి, మాల నరసమ్మ, మాల మల్లన్న, మాల హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండెవైద్యశిబిరానికి విశేష స్పందన



**చాగలమర్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** స్థానిక చాగలమర్రి పట్టణంలోని రాఘవేంద్ర పాఠశాల సమీపంలో నిర్వహించిన గుండె ఉచిత వైద్యశిబిరానికి వివేష స్పందన లభించింది. జువారి ఫార్మహబ్ లిమిటెడ్ జైకిసాన్ జంక్షన్ చాగలమ ర్రివారి ఆధ్వర్యంలో సవేరా కింగ్స్ హాస్పటల్ సహకారంతో గురువారం క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉచిత గుండె శస్త్రచికిత్సలు పొందారు. వైద్యపరీక్షలు నిర్వహించుకున్న ప్రజలకు సిబ్బంది తగు సూచనలు, సలహాలు ఇచ్చి ఉచితంగా మందులు అందజేశారు. కడప రాఘవేంద్ర ఆసుపత్రి టీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ర్యాలీ




**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఏఐటియుసి మండల మహాసభ గురువారం నిర్వహించారు. ఈమహాసభ జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎర్రజెండాలు పట్టుకొని నినాదాలతో కార్మికుల ఐక్యతను ప్రదర్శించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటీయుసి జెండాలు అవిష్కరించారు. అనంతరం స్థానిక సాయిబాబా గుడిలో సమావేశంలో జిల్లా సెక్రెటరీ సుంకయ్య మాట్లాడుతూ అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయుసి యొక్క అవశ్యకత చరిత్ర కార్మికుల కోసం చేసిన పోరాటాల గురించి వివరించారు. ఏఐటియుసీ ఎలా పుట్టింది ఏఐటియుసి 1920లో స్థాపించబడి స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన తొలి జాతీయ స్థాయి కార్మిక సంఘాలలో ఇదిఒకటని అప్పటి నుండి దేశవ్యాప్తంగా కార్మికవర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తుంది. ఏఐటియుసి అవసరం ఏమిటి ముఖ్య అంశాల గురించి కార్మికుల హక్కులను రక్షించేందుకు సంఘటిత శక్తి అవసరం, కనీస వేతనాల కోసం ఉద్యమాలు, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, మహిళా కార్మికుల భద్రత, ప్రైవేటీకరణ విధనాలకు వ్యతిరేక ఉద్యమాలు, ఏఐటియుసి అనేక సందర్భాల్లో కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు సాధించిందన్నారు. ధరలు పెరుగుదల నిరుద్యోగ, ఉద్యోగ భద్రత వంటి సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తుందన్నారు. ఈమహాసభలో నాయకులు సంఘ సభ్యులు, పలువురు కార్మిక నాయకులు పాల్గొని కార్మికుల ఐక్యత శక్తి అని పిలుపునిచ్చారు. మండల స్థాయిలో ఏఐటియుసిని మరింత బలోపేతం చేసి ప్రతికార్మికుడి సమస్య పరిస్కరించేవిధంగా పనిచేయాలని తీర్మానించారు. ఈమహాసభలో మండలంలోని కార్మిక వర్గానికి నతూన ఉత్సాహం నింపిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సిపిఐ సెక్రెటరీ రంగనాయుడు, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సంజీవుడు, నియోజకవర్గ ఏఐటీయుసి ఇంచార్జీ శివ బాలకృష్ణ, సిపిఐ సెక్రెటరీ శివరయ ్య, పట్టణ కార్యదర్శి సూరి, అవుకు ఏఐటీయుసి సెక్రెటరీ నాగాంజనేయులు, రైతు సంఘం నాయకులు పుల్లయ్య, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## వైద్య చరిత్రను ఏకీకృతం చేసే డిజిటల్ హెల్త్‌కార్డును పొందండి

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

ఆయుస్మాన్ భారత్ హెల్త్ ఖాతా (అబా ఐడి) ఆయుస్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద స ృషించబడిన ఒక ప్రత్యేకమైన హెల్త్ ఐడి అబా కార్డ్ అని, ఇది ఒక వ్యక్తి యొక్క వైద్య చరిత్రను ఏకీక ృతం చేసే డిజిటల్ హెల్త్ కార్డుగా పనిచేస్తుందని వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ అన్నారు. జూపాడుబంగ్లా ప్రాదిజమి ఆరోగ్య కేంద్రంలో గురువారం రోగులకు ఎల్క్ట్రానిక్ హెల్త్ రికార్డ్సు, అబా డిజిటల్ హెల్త్ కార్డుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబా ఐడి కార్డ్ వల్ల రోగులు తమ ఆరోగ్య డేటాను వైద్యులతో సజావుగా పంచుకోవచ్చన్నారు. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డ్సు అందించడం ద్వారా మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే అబా కార్డు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అబా కార్డును పొందడం వల్ల అందుబాటులో వున్న ఆరోగ్య సంరక్షణ కోరుకునే ప్రతి ఒక్కరికి ప్రయోజనకరంగా వుంటుందన్నారు. దీర్ఘకాలిక రోగాలతో భాదపడే వారికి ఈ అభా కార్డు వల్ల ప్రత్యేకమైన ప్రయోజనం పొందవచ్చాన్నారు. ప్రాదిజమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్సల నిమిత్తం వచ్చే వారు ఆధార్ కార్డు, ఆధార్ లింకైన సెల్ నెంబర్ తీసుకొని రావాలన్నారు. ప్రాదిజమి ఆరోగ్య కేంద్రంలోనే రోగులకు అబా ఐడి స ృష్టించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు విష్ణు ప్రియ, సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## సాప్ క్రీడల్లో రాణించిన విద్యార్థికి అభినందన




**హొళగుంద, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మంత్రసాని శివన్న సాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన బాలాజీ నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి అండర్-17 చెస్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. 6 మ్యాచ్‌లలో 3 మ్యాచ్‌లలో విజయం సాధించాడు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పి.కబీర్‌సాబ్ విద్యార్థిని అభినందించి, సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి మంత్రసాని శివన్న క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదోని డిఎస్పికి బదిలీ వీడ్కోలు

**: హాజరైన ఆదోని డివిజన్ పోలీస్ అధికారులు : ప్రశంసలతో ముంచేత్తిన అధికారులు : బదిలీపై వెళ్లడం బాధాకరం, విధులలో సర్వసాధారణం ఆదోనినీ ఎప్పటికీ గుర్తుంచుకుంటా డి.ఎస్.పి మర్రిపాటి హేమల**



**ఆదోని క్రైమ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ డిఎస్పి మర్రిపాటి హేమలత బదిలీపై వెళ్లడం జరిగింది. బదిలీపై వెళ్లడంతో గురువారం సాయంత్రం డివిజన్ పరిధిలోని సీఐలో, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది వీడ్కోలు సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో ముఖ్యంగా సిఐలు మాట్లాడుతూ ఆదోని డిఎస్పి మర్రిపాటి హేమలత ఆదోనికి ఎన్నో సేవలు చేస్తున్నారని, ముఖ్యంగా పోలీసులకు శాంతిభద్రతల విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, ఎలాంటి ఒత్తిడులైనా సరే తాను స్వయంగా ఎదుర్కొనే వారని, కిందిస్థాయి సిబ్బందిపై ఎప్పుడు చిరాకు పడటం గాని, సీనియర్ ఆఫీసర్ బాసిజం చూపించడం చేయలేదని, ప్రతి ఒక్కరిని తనదైన పద్ధతిలో ఉద్యోగాన్ని రాజీ లేకుండా చేయించారు, ఇలాంటి ఆఫీసర్లు అరుదుగా ఉంటారని కొనియాడారు. మొదటి పోస్టింగ్ లో భాగంగా ఆదోనికి రావడం జరిగింది కానీ ఎంతో అనుభవమున్న వారిలా లాండ్ ఆర్డర్ విషయంలో రాజీలేని ఉద్యోగం చేశారు, ఇలాంటి ఆఫీసర్ ఆదోనికి రావడం గర్వకారణం ముఖ్యంగా మాలాంటి అధికారులు మేడం దగ్గర పనిచేయడం మర్చిపోలేని విషయం, బదిలీపై వెళ్లడం ఉద్యోగంలో భాగమైనప్పటికీ మేడం వెళుతుంటే ఒకంత భావోద్వేగం వస్తుంది కానీ అధికారులకు బదిలీలు సర్వసాధారణం మనం ఎక్కడికి వెళ్లినా ప్రజలకు మంచి చేయడానికి ఉంటాం మేడం మరింత ఉన్నత స్థాయిలో ,ఉన్నత హోదాలో చూడాలని ఆకాంక్షిస్తున్నామని డివిజన్లోని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని త్రీటౌన్ సీఐ రామలింగమయ్య, టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ గౌస్, వన్ టౌన్ సిఐ చంద్రశేఖర్, రూరల్ సీఐ నల్లప్ప, డివిజన్ పరిధిలోని ఎస్ఐలో, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి..

**: డి.ఎస్.పి. ఆర్. రామంజి నాయక్**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రతి ఒక్క ఉద్యోగికి ఉద్యోగంతో చేసుకుంటూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఆత్మకూరు డి.ఎస్.పి. ఆర్. రామంజి నాయక్ తెలిపారు. గురువారం పట్టణంలోని కెవికె స్టేడియంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వెటర్నరీ ఉద్యోగులు సమన్వయ క్రీడా పోటీలను హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా డీఎస్పీ మహిళా విభాగంలో ఖోఖో,వాలీబాల్,షటిల్ ఆడారు మరియు పురుషుల విభాగంలో క్రికెట్,వాలీబాల్,షటిల్,కబడ్డీ క్రీడలు ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతిరోజు క్రీడలు ఆడడంతో మానసిక ఉల్లాసంగా ఎంతో ఉత్సాహంగా ఉంటుందని కొనియాడారు విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొంటే రాబోయే భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎం ఎన్ వి.రాజు ,జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి ,వెటర్నరీ ఏడి వెంకటేశ్వర్లు ,డాక్టర్ కిషోర్ ,అరుణ , ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ,కరిముల్లా , రాజేష్ ,జావీద్,రమేష్ పాల్గొన్నారు.

## వేలాల పాటలో పాడిన బకాయిలు చెల్లించండి

**: ఇంటి పన్నులు కొళాయి పన్నులు సకాలంలో చెల్లించండి డి.డి.ఓ నరసింహారెడ్డి..**



**బనగానపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పట్టణంలోని మేజర్ గ్రామపంచాయతీలో ఇటీవల పలు వేలాల పాటలో పాడిన వారు తమ బకాయిలు చెల్లించకపోతే వారికి గ్రామపంచాయతీలు కల్పించే అన్ని వసతులు కట్ చేస్తామని డోన్ డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరసింహారెడ్డి హెచ్చరించారు గురువారం ఆయన బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా పలు వేలాల పాటలో పాడిన వారు బకాయిలు చెల్లించకపోవడంతో వారిని పిలిపించి బకాయిలు వెంటనే చెల్లించాలని హెచ్చరించారు ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో డోన్ డిడిఓ నరసింహారెడ్డి మాట్లాడుతూ బకాయిల వివరాలను వివరించారు నిలుపబడిన వాహనాల స్టాండ్ 20 లక్షల వేలంపాటలో పాతదారుడు నాలుగు లక్షల మాత్రం చెల్లించారని ఇంకా 16 లక్షల బకాయిలు చెల్లించవలసి ఉన్నదని అన్నారు అలాగే దిన వారం మార్కెట్ పటాదారుడు 20 లక్షల 12 వేల కు పాట పాడగా ఐదు లక్షలు మాత్రమే చెల్లించారని ఇంకా 15 లక్షల 12 వేల రూపాయలు చెల్లించవలసి ఉన్నదని అన్నారు అలాగే జంతువాదేశాలకు వేలంపాటలో రెండు లక్షలు చెల్లించవలసి ఉండగా లక్ష మాత్రమే చెల్లించారని ఇంకా లక్ష రూపాయలు ఉన్నాయని అన్నారు వారు చెల్లించకపోతే గ్రామపంచాయతీ వారికి కల్పించిన వసతులు సౌకర్యాలు అన్నిటిని కట్ చేయడం జరుగుతుందని డిడిఓ నరసింహారెడ్డి హెచ్చరించారు బకాయిలు చెల్లించాలని ఇప్పటికే వారికి మూడుసార్లు నోటీసులు ఇచ్చామని చివరకు వారికి జప్తు నోటీసులు కూడా ఇవ్వాలని గ్రామపంచాయతీ అధికారులకు డిడిఓ నరసింహారెడ్డి ఆదేశించారు అలాగే కొళాయి పన్నులు ఇంటి పన్నులు బకాయిలు చెల్లించని వారికి కూడా గ్రామపంచాయతీ కల్పించే వసతులు సౌకర్యాలు కట్ చేయడం జరుగుతుంది అని ఆయన హెచ్చరించారు ఇకనైనా వేలంపాట దారులు ఇంటి పన్నులు కొళాయి పన్నులు చెల్లించని పక్షంలో జప్తు చేయడం కూడా జరుగుతుంది అని ఆయన హెచ్చరించారు కాబట్టి వేలంపాటదారులు కొళాయి పన్నులు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి పట్టణ అభివృద్ధికి సహకరించాలని డిడిఓ నరసింహారెడ్డి కోరారు అలాగే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను కూడా వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు ఈ మేరకు వారికి తాకిదులు కూడా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో తిరుమలేశ్వర్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి విరాళము అందించిన మురహరి రెడ్డి



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరధిలోని కడివెల్ల గ్రామంలోని ఏబీఎం చర్చి శిఖరం నిర్మాణం కొరకు వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కెఆర్ మురహరి రెడ్డి విరాళము రూ లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా మురహరి రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు నీయోజకవర్గంలో అందరికి అందుబాటులో ఉంటూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కడివేళ్ల గ్రామంలో చర్చి నిర్మాణానికి అడిగిన వెంటనే లక్ష విరాళము అందిచడం గొప్ప విషయం అన్ని గ్రామా ప్రజలు అన్నారు. ముందుగా జిల్లా ఉపాధ్యక్షులు మురహరి రెడ్డినీ శాలువా వేసి పూలమాలతో సన్మానం చేసి గ్రామా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.బీ.ఎం సంఘం నిర్వాహకులు జి సులోమాన్, జీ రాజన్న, జి జమ్మన్న, జి సుధాకర్, జి జీవరత్నం, ఎస్ శాంతన్న, కానిపోగు పెద్దయ్య, జి అలీషా, జి రాముడు, పి బాబు తదితరులు పాల్గొని విరాళాన్ని అందుకున్నారు.

## పోటా పోటీగా టిడిపి నాయకులు అభివృద్ధి పనులకు భూమి పూజలు..





**పెద్దకడబూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ కింద 25 లక్షలతో చేపట్టే సిసి రోడ్ల నిర్మాణ పనులకు టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి వర్గీయులు ఒకేరోజు వేరువేరుగా భూమి పూజలు చేశారు రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ మల్లికార్జున సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప ఆధ్వర్యంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు నరసింహులు నీటి సంఘం ఉపాధ్యక్షులు చంద్ర హనుమంతు నాగప్ప తదితరులు సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజలు చేయగా అలాగే రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు సిద్ధప్పద ని వీరేష్ గౌడ్ నీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ తదితరులు సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు తమ అధినాయకుల ఆదేశాల మేరకే సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజలు చేయడం జరిగిందని వారు తెలిపారు

## నల్లకన్ను గారికి సిపిఐ నివాళి



**బనగానపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు స్వాతంత్ర పోరాట సమరయోధులు కామ్రేడ్ ఆర్.నల్ల కన్నుగారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ ఆర్ నల్లకన్ను గారు చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం జరిగినది 1925 వ సంవత్సరంలో పుట్టిన నల్లకన్ను భారతదేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ సైన్యానికి ముచ్చమటలు పట్టించారని ఆ తరువాత మార్క్స్ ,లెనిన్ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీలో తనను విలీనం చేసుకొని వర్గ,కుల వివక్షకు వ్యతిరేకంగానూ, ప్రజా సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ ఆర్ నల్లకన్ను తన తుది శ్వాసను విడిచారని తమిళనాడు రాష్ట్ర ప్రజల గుండె ల్లో గాంధీగా పేరుపొందిన నల్ల కన్ను లేరని నిజాన్నిజీర్ణించుకోలేకపోతున్నారని సిపిఐ నంద్యాల జిల్లా రంగనాయుడు తెలిపారు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య సిపిఐ మండల కార్యదర్శి శివయ్య రైతు సంఘము జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు ఏటీపీఎన్ ఎమ్ నాయకులు కోయలకొండ నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి నల్లకన్ను గారికి నివాళులు అర్పించారు.

## నిషేధిత వస్తువులను విక్రయిస్తే చర్యలు

**- ఎస్ఐ హరిత - దుకాణాలు తనిఖీ చేసిన ఎస్ఐ**

**మద్దికెర, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 100 మీటర్ల పరిధిలో ఉన్న వివిధ దుకాణాలను గురువారం ఎస్ఐ హరిత అకస్మాత్తుగా తనిఖీ చేశారు. సిగరెట్లు, గుట్కా తదితర నిషేధిత వస్తువులను సోదా చేశారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగినా, గుట్కా వాడినా, అమ్మిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు భీంరెడ్డి రూ.10 వేలు విరాళం



**మంత్రాలయం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** మండలంలోని 52-బసాపురం గ్రామంలో జరుగుతున్న గ్రామదేవర సందర్భంగా యువతకు వైసీపీ మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి గురువారం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. గ్రామదేవరలో యువత నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. యువతలో ఉత్సాహం పెంపొందించేందుకు ఈ విరాళాన్ని అందించారు. ఈ నేపథ్యంలో యువకులు భీంరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశపరీక్ష వాయిదా

**- ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ**



**పగిడ్యాల, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అర్ అంబేద్కర్ గురుకులాలలోని 6వతరగతి నుంచి 10వతరగతి వరకు ఖాళీసీట్లను భర్తీచేసేందుకు నిర్వహిస్తున్న ప్రవేశపరీక్షను మార్చి 2నుండి 8వతేదీవరకు వాయిదా వేయడం జరిగిందనీ పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. గురువారం అమె మాట్లాడుతూ విద్యాశాఖా ఆదేశాలమేరకు 9వతరగతి విద్యార్థులకు సమ్మెటివ్ అసెస్మెంట్ -2పరీక్షలు జరుగుతున్నందున ఈ మార్పుచేశరన్నారు. ఈ మార్పును దరఖాస్తులు చేసిన విద్యార్థులు గుర్తించాలనీ తెలిపారు. ఇప్పటికే కేటాయించిన పరీక్షా కేంద్రాలు సమయాల్లో ఏలాంటి మార్పు లేదన్నారు. అయితే 5వతరగతి,ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి పరీక్షను యధావిధిగా మార్చి నెల 1వతేదీన నిర్వహించడం జరుగుతుందనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

## జనావాసం లేని చోట 400 మీటర్ల సి.సి.రోడ్డు

**- ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ అధికారుల లీలలు**



**పత్తికొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** పత్తికొండలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. అధికారులు తలుచుకుంటే శ్మశానం సమీపంలో జనవాసాలు లేని చోట 400 మీటర్ల సి.సి.రోడ్డు ఔరా అనిపించారు. ఎవరికి ఉపయోగ పడనిచోట రోడ్డు వేసి అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరికి తోచినట్లు వారు దోచుకుంటున్నారు. కాలనీలో రోడ్డు వేయాలని అధికారులకు ప్రజలు వినతి పత్రాలు ఇచ్చిన ఏ మాత్రం స్పంధించని అధికారులు జనవాసం లేనని వేస్తున్న సిసి కోడ్డుపై నోరు మెదపక పోవడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు పిఆర్ డిపార్ట్మెంట్ ఇవ్వడం వలన అవి పక్కదారి పడుతున్నాయని తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఎన్ఆర్ఇజిఎస్ చేస్తున్న నిధుల ధుర్వినియోగంపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అరోగ్యసేవలపై ప్రజాబిప్రాయం ఇంకా మెరుగుపడాలి

**: రుద్రవరము ,పెద్దయమ్మనూరు, అళ్లగడ్డ పిహెచ్సిలపై మండిపాటు**



**నంద్యాల, పిబ్రవరి 26, ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాఓ వైద్య శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై సానుకూల అబిప్రాయం ఇంకా మెరుగుపడాలని జిల్లా కలెక్టరు రాజకుమారి వైద్యాదికారులకు సూచించారు..గురువారము కలెక్టరేట్లఓని ఎన్ఐసి వీడియో కాన్పురెన్సు హాల్ నుండి మెడికల్ అఫీసర్లు పిహెచ్సి వైద్యులు ప్రభుత్వ సర్వజన అసుపత్రి సూపరడెంట్ తదితరులతో జూమ్ కాన్పురెన్సు ద్వారా సమీక్ష సమావేషము నిర్వహించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వఅసుపత్రులకు వచ్చే ప్రి రోగికి సమయానికి నాణ్యమైన వైద్యసేవలు అందించడముపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యగంగ పెద్దయమ్మనూరు రుద్రవరము ప్రాదమిక అరోగ్యకేంద్రాల వద్ద వైద్య సేవలపై ప్రజల్లో ప్రతికూల అబిప్రాయం ఉట్లు గుర్తించినందున అక్కడి వైద్యులు సేవా దీర్ఘదము తో వ్యవహరించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని అదేశించారు. అలాగే అళ్లగడ్డ పిహెచ్సిపై ఐవిఅర్యస్ కాల్స్ ద్వారా పిర్యాదులు వచ్చిన నేపద్యములో సేవల్లోలోపాలు పునరావృతము కాకుండా తోణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని అదేశించారు. ప్రభుత్వ సర్వజన అసుపత్రిలో కూడా రోగులకు సకాలంలో చికిత్స అవసరమైన సైకర్యాలు అందేలా సూపరిండెంట్ చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రాదమిక అరోగ్య వైద్యులు ఖాళీ పోస్టులు లేకుండా వెంటనే భర్తి ప్రక్రియచేపట్టాలని డియంహెచ్ఓను అదేశించారు. అసుపత్రి పరిపరాల్లోపరిశుబ్రమైపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అవసరమైతే హెచ్డియఫ్ నిదులను వినయోగించి శానిటేషన్ మెరుగుపరచాలని తెలిపారు. వైద్యసిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలను మార్యదపూర్వకముగా లుకరిస్తు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వసర్వజన అసుపత్రిలో ఉచితంగా మందులు అందించడముతో పాటు ప్రాదమిక అరోగ్యకేంద్రాలకు వచ్చే రోగులకు పూర్తి స్థాయి వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలనికలెక్టరు స్పష్టము చేశారు ఈకార్యక్రమంలో డియంహెచ్ఓ వెంకటరమణ అదనపు డియంహెచ్ఓ డాక్టరు శారద, డిసిహెచ్యస్ డాక్టరు ఓ.లలిత తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన ఉపాధి కూలీ



**రుద్రవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః** ఉపాధి కూలీ పనులు చేస్తుండగా పాముకాటుకు వ్యక్తి గురైన సంఘటన గురువారం వెలగలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గురువారం గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు ఉపాధి హామి పథకంలో కాల్వలో పూడికతీత పనులు చేసేందుకు గ్రామస్థులు వెల్లడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో కాల్వలో పూడికమట్టిని తీసేక్రమంలో వెలగలపల్లి గ్రామానికి చెందిన రామచంద్రునికి పాముకాటు వేసిందన్నారు. విషయం తెలుసుకున్న తోటి ఉపాధి కూలీలు వెంటనే రుద్రవరంలోని ఆయుర్వేద వైద్యుని వద్దకు చికిత్స నిమిత్తం తీసుకురావడం జరిగిందన్నారు.

## కమిటి సభ్యులు సమన్వయంతో పని చేసి పార్టికి వన్నెతేవాలి



**నంద్యాల, పిబ్రవరి 26, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా యువ మోర్చా కమిటి సభ్యులుగా ఎన్నికైన వారు సమన్వయముతో పనపి చేసి పార్టికి వన్నె తీసుకురావాలని బిజేపి జిల్లా అధ్యక్షులు అబిరుచి మధు కోరారు. గురువారము నంద్యాల జిల్లా యువ మోర్చా జిల్లా కమిటి ఎన్నికలు జిల్లా అధ్యక్షులు అబిరుచి మధు అదికారికముగా ప్రకటించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ యువను పార్టి సిద్దాంతాల దిశనగా సమీకరించి జిల్లాలో పార్టిని బలోపేతము చేయడానికి కీలక పాత్ర పోషించాలన్నారు. కమిటి సభ్యులంతా సమన్వయములో పని చేసి పార్టికి వన్నె తేవాలన్నారు. ప్రతి మండలం ప్రతిగ్రామంంలో పార్టిని బలోపేతముచేయాలని సూచించారు. యువతే దేశ భవిషత్తుని ని యువమోర్చా కార్యకర్తలు ప్రజల్లో నమ్మకం పెంనపొందించాలన్నారు. జిల్లా రాజకీయాల్లో యువశక్తి కీలకంగా మారుతోందని పార్టి కార్యక్రమాలను మరింత వేగవంతము చేయడంలో యువ మోర్చా ముందుండాలన్నారు. కొత్త కమిటి మరింత ఉత్సాహముతో కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చాఅద్యక్షులు వెంకటేశమాట్లాడుతూ పార్టి అశయాలను అనుగణంగా కమిటి పనిచేయాలని కోరారు.

## కుటుంబకలహాలతో మహిళ అత్మహత్యయత్నము : కాపాడిన ఇప్స్పెక్టరు



**నంద్యాల, పిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి :** కుటుంబకలమాలతో నంద్యాల వద్ద కుందూ నదిలో మహిళ దూకి అత్మహత్య చేసుకోబోగా నిదినిర్వహణలో ఉన్న ట్రిపిక్ ఇస్పెక్టరు చాంద్ భాష సిబ్బందితో కలిసి రక్షించారు. వివరాలోకి వెళ్లితే నంద్యాల వద్ద కుందూలోకి ఓ మహిళ నదిలోకి దూకేందుకు యత్నిస్తుండగా అక్కడే విది నిర్వహణలో ఉన్న చాంద్ భాష తన సిబ్బందిని నాగయ్య, పిసి అలాం పి నాగేషు వాహనము దిగి మహిళను కాపాడారు. బ్రిజ్జిపైన అటు గా వెల్లుతున్న పెద్ద మనుషులను అపి మహిళనలు వారి సమక్షంలోవిచారించిగా సదరు మహిళ తన పేరు తెలియజేస్తూ ఉదయం నాతో భర్త మరియు నా అత్త గొడవ పడ నన్ను చాల ఖబాదపెట్టారిన అందుకు నేను అత్మహత్య చేసుకునేందుకు కుందూ నదిలోకి దూకుతుండగా మీరు వచ్చి పట్టుకున్నారు .నేను చచ్చిపోవాలని నిర్ణయించుకుని నాకు వున్నా ఒక కూమారుని స్కూలు వద్ద వదిలి వచ్చానిన ఏడూస్తు చెప్పుతుండగా మేముపెద్దమనుషుల సహకారముతో అమెను ఓదార్చి అక్కడి నుంచి పోలీసువాహనములో అమె ఇంటి వద్ద తీసుకునిపోయివారి అన్న మామ అక్కలకు అప్పగించామని ఇస్పెక్టరు చాంద్భాష చెప్పారు.

## మామిడి ఫ్రూట్ కవర్లతో తెగుళ్లు, పురుగులను నివారించవచ్చు

**- ఉద్యానవన శాఖ విస్తరణాధికారి ఎ.నాగసునీల్కుమార్**




**దేవనకొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** మామిడి ఫ్రూట్ కవర్లతో తెగుళ్లు, పురుగులను నివారించవచ్చని ఉద్యానవన శాఖ విస్తరణాధికారి ఎ.నాగసునీల్కుమార్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని కప్పట్రాళ్ల, చెల్లెలచెలిమల గ్రామాల్లో మామిడి పంట మీద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మామిడి ఫ్రూట్ కవర్ ఒక కవర్ రెండు రూపాయలు పడుతుందని, వాటికి గానూ ఒక రూపాయి సబ్సిడీ రూపంలో రైతు ఖతాలో జమ చేస్తారని తెలియజేశారు. మామిడి పంటలో మామిడికాయలు, కోడిగుడ్డు సైజులో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్లు వాడడం వల్ల మామిడిలో వచ్చే రసం పీల్చు పురుగులను, తెగుళ్లను కాయకు సోకకుండా కాపాడుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఫ్రూట్ కవర్లు కట్టిన మామిడి పండుకు మార్కెట్లో మంచి ధర పలుకుతుందన్నారు. ఫ్రూట్ కవర్లు కట్టడం వల్ల చీడపీడలు, మంగు పండుగా తదితర వాటిని అరికట్టవచన్నారు. పూత ఎక్కువగా ఉండడం, తేనెమనను పురుగులు, రసం పీల్చు పురుగులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. తేనె మంచు పురుగులు నివారణకు బుక్రోబెంజిన్ మరియు హస్పేట్, ల్యాండ్ సైల్మొత్రిన్ మందులు పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. తామర పురుగుల నివారణకు పిప్రోనిల్, వేపనూనె కలిపి పిచికారి చేయాలన్నారు. రైతులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నల్లకన్నుకు నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు



**దేవనకొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** కమ్యూనిస్టు అగ్ర నాయకులు, తమిళనాడు గాంధీగా పిలవబడే కామ్రేడ్ ఆర్.నల్లకన్నుకు గురువారం స్థానిక సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి నరసారావు, పట్టణ సహాయ కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణలు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు, స్వాతంత్ర్య పోరాట సమరయోధులైన కామ్రేడ్ ఆర్.నల్లకన్ను చెన్నైలోని రాజీవ్గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడన్నారు. 1925వ సంవత్సరంలో పుట్టిన నల్లకన్ను దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ నల్లకన్ను అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు కండప్ప, శేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, నరేష్, రామంజి పాల్గొన్నారు.

## రాతిదూలం పందెం పోటీల్లో విజేత వెంకటగిరి ఎద్దులు



**క్రిష్ణగిరి, ఫిభ్రవరి 26, ప్రభాతవార్త :** మండల పరిదిలోని బోయబొంతిరాళ్ల గ్రామంలో సుంకులాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన రాతదూలం పందెం పోటీలను గ్రామ సర్పంచు రవి మోహన్ ప్రారంభించారు. పోటీల్లో కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శశాంక్శ్రేయ ఎద్దులు 2500 మీటర్లు లాగి మొదటిస్థానంలో నిలిచాయి.రెండవస్థానంలో తుగ్గలి మండలం మారెళ్ల గ్రామానికి చెందిన లాల్ఖాసీం,బేతెంచెర్ల గ్రామానికి చెందిన మే కల భానుజా ఎద్దులు ఉమ్మడిగా పాల్గొని నిలిచాయి.మూడవస్థానంలో కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శశాంక్ శ్రేయ ఎద్దులు నిలిచాయి.నాలుగవస్థానంలో డోన్ మం డలం సీసంగుంతల గ్రామానికి చెందిన అల మదన్మోహన్రెడ్డి ఎద్దులు నిలిచాయి.ఐదవ స్థానంలో వుండవల్లి గ్రామానికి చెందిన వడ్డెమాను అంజిరెడ్డి ఎద్దులు నిలిచాయి.వీరికి రూ 30116,రూ20116,రూ10116,రూ5116,రూ3116 బహుమతులను దాతలు,గ్రామ పెద్దలు,ఉత్సవ కమీటీసభ్యుల సమక్షంలో గెలిచిన ఎద్దుల యజుమానులకు అందజేశారు.

## మామిడిపంటలపై రైతులకు అవగాహన సదస్సు



**క్రిష్ణగిరి, ఫిభ్రవరి 26, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంభాలపాడు, చుంచు ఎర్రగుడి, గ్రామాల్లోని మామిడి తోటలను ఉద్యానవనశాఖ అదికారులు గురు వారంరోజు సందర్శించారు. ఈ సందర్బంగా శాఖ అదికారి నరేశ్ కుమార్రెడ్డి మాట్లాడుతూ ఈ పంటలో అధిక దిగుబడులు సాదించడానికి రైతులకు అవగాహన కల్పించారు.చీడపీటలను తట్టుకోవడానికి 50శాతం రాయితీతో రైతులకు కవర్లు అందించటం ఇస్తామన్నారు.కనిష్ఠంగా 3వేల కవర్లు,గరిష్టంగా 30వేల కవర్లు ఇస్తామన్నారు.1రూపాయిరేటురైతుకు పడుతుందన్నారు. మామిడి కాయ కోడిగుడ్డు సైజు వచ్చేలోపు కాయలకు కవరు కట్టాలన్నారు.దీనివలన కాయలకు బంక తె గులు,మచ్చతెగులు,నివారించవచ్చునన్నారు.కాయ నాణ్యతలో కూడ మార్పు వస్తుందన్నా రు.దీని వలన పంటలో అధిక దిగుబడి సాదించవచ్చునన్నారు.కవర్లు కావాల్సి న రైతులు స్థానిక రైతుసేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు.ఈ అవకాశంను రైతులు సద్విని యోగపరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీమత్కోణిదేల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**– సర్వం సిద్ధం చేసిన ఆలయ కమిటీ నిర్వహాకులు**

**నందికొట్కూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో వెలసిన శ్రీ మత్కొణిదేల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.. ఈ నెల 26 నుండి మార్చి 2వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా గురువారం అక్షతారోహణం, దేవుని తలంబ్రాలు, రాత్రి 11.30 వరకు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు 27న గజారోహణ, రాత్రి తులా లగ్న మందు స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. 28 రాత్రి ప్రభోత్సవం, మార్చి 1వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు స్వామివారి రథోత్సవం, 2న పారువేట, పూర్ణాహుతి కార్యక్రమాలు, మార్చి3న వసంతోత్స వంతో బ్రహోత్స వాలు ముగియనున్నాయని దేవాలయ కార్య నిర్వహణాధికారి కార్తీక్, ఆలయ ధర్మకర్త కిరణ్‌కుమార్ తెలిపారు.

**ఆలయ చరిత్ర:**
ఈ ఆలయానికి సుమారు 500 సంవత్సరాల చరిత్ర



ఉందని రెడ్డి రాజుల కాలనికి చెందిందని అందుకు ఆలయ సమీపంలో ఉన్న కొండారెడ్డి బావిని ఉదాహారణగా చెబుతుంటారు. ఈ బావి నుండి ప్రతి రోజు ఆలయ అర్చకులు బిందెసేవ(నీరు) తెచ్చి స్వామివారికి అభిషేకం, మహద్యాహ్నం మహా నైవేద్యం, సాయంత్రం ప్రదోష పూజలు నిర్వహిస్తారు, ప్రతి సంవత్సరం పాల్గుణ మాస శుద్ధ దశమి పురస్కారించుకొని బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు, రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. నందికొట్కూరు నియోజకవర్గం నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి మరియు తెలంగాణ , కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొపి స్వామివారిని దర్శించుకునేందుకు తరలి వస్తారు. ప్రహోత్స వారు(తిరునాల) సంధర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీలు, పొట్టేళ్ళ పోటీలు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తారని గ్రామ పెద్దలు తెలిపారు.



# తెరుచుకోని జాతీయ బాల కార్మికుల పునరావాస సంస్థ కార్యాలయం

**– స్వచ్ఛంధ సంస్థలకు నిధులు కేటాయించాలి**
**– 8 నెలలు గడిచిన రాని ప్రాజెక్టు డైరెక్టర్**

**నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**
గత ఎనిమిది నెలలుగా జాతీయ బాల కార్మికుల పునరావాస సంస్థ కార్యాలయం తెరుచుకోవడం లేదని, దీంతో స్వచ్ఛంధ సంస్థలకు నిధులు విడుదల కాక సంస్థల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రాజెక్టు డైరెక్టర్ దాదాపు 8 నెలల నుంచి కార్యాలయానికి రావడంలేదని సంస్థల నిర్వాహకులు వాపోతున్నారు. 1996 లో అప్పటి జిల్లా కలెక్టర్ కె.రాజు కర్నూలు జిల్లాకు ప్రత్యేకంగా 200 పాఠశాలలు మంజూరు చేశారని అప్పట్లో అవి స్వచ్ఛంధ సంస్థలకు నిధులు సకాలంలో మంజూరు కావడంతో స్వచ్ఛంధ సంస్థలు, బాలకార్మికుల నిర్వహణ సక్రమంగా కొనసాగాయి. 2008 నుండి ప్రాజెక్టు డైరెక్టర్ల నిర్లక్ష్యంగా కారణంగా సక్రమంగా నిధులు తెప్పించడంలో విఫలం కావడంతో స్వచ్ఛంధ సంస్థల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. కొంత మంది ప్రాజెక్టు




డైరెక్టర్ల స్వార్థంతో 2011 నుండి 2015 వరకు కొంత మంది ఎన్జీవోలకు నిధులు ఇవ్వకుండా అడ్డుకోవడంతో స్వచ్ఛంధ సంస్థలు నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఉమ్మడి జిల్లాల ఎన్.సి.ఎల్.పి. నిర్వాహాకులు ఎన్నోసార్లు కలెక్టర్, పీడీ, డి.ఆర్.డి.పి.డి గాని లేబర్ డిపార్ట్మెంట్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సంస్థల నిర్వాహాకులు వాపోయారు. 2022లో కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్షకు అప్ప చెప్పిన వారు ఇంతవరకు సమగ్ర శిక్ష వారు కాని జాతీయ బాల కార్మీక పునరావాస సంస్థ వారు కాని పాఠశాలలు నిర్వహిస్తున్న స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు నిధులు మంజూరు చేయలేదని, ఎన్సీఎల్పీ సంస్థలలో పని చేసే సిబ్బందికి మాత్రం జీతాలు వస్తున్నాయి వాటిని ఎవరు ఇస్తున్నారో వారికే తెలియాలి. ఆఫీసు కంప్యూటర్లు, జీపులు, ప్రొజెక్టర్లు మాయం అయ్యాయి. ఈ విషయం కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి కి స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు కలిసి రావలసిన బకాయిల గురించి వివరించారు. జాతీయ బాల కార్మీక పురాణ వాస సంస్థకు జిల్లా కలెక్టర్ లేబర్ డిపార్ట్మెంట్‌కు చెందిన అధికారిని ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమించారు. ఆయన వచ్చి కూడా 8 నెలలు అవుతున్నా బాల కార్మీక పాఠశాలల నిధుల గురించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, లక్షల్లో బకాయిలు పేరుకొని పోయాయయని ఇప్పటికై ప్రాజెక్టు డైరెక్టర్ తగగు చర్యలు తీసుకొని వెంటనే సంస్థలకు నిధులు విడుదల చేసి ఆదుకోవాలని నిర్వాహాకులు కోరారు.

# రైతులను ఆదుకొనే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం

**: డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్**



**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
ఈరోజు కర్నూలు నగరంలోని ఫార్చునర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ మరియు జిల్లా సహకార కోపరేటివ్ బ్యాంకుల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, డిసిసిబి సీఈఓ రామాంజనేయులు, డిసిఓ వెంకట కృష్ణ, రామాంజనేయులు, డిసిఎంఎస్ మేనేజర్ రాజేష్, ఉమ్మడి జిల్లా పిఎసి చైర్మన్లు మరియు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మరియు నాగేశ్వర యాదవ్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చే సహకారాలు రుణాల పై మరియు సాగు చేసిన పంటలను ఒకేసారి ఒకచోట సేకరించి ప్రభుత్వం రైతులనుండి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది. అలాగే రైతులకు ఇచ్చే రుణాలు మరియు వసూళ్ల గురించి, సహకార సంఘాల ఆస్తులను పరిరక్షించడం, వాటి ఆదాయాలను పెంపొందించడం గురించి చర్చించడం జరిగింది. అలాగే సహకార సంఘాలలో వివిధ సంస్కరణలు తీసుకొని వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పదవి నుంచి జూపాడుబంగ్లా ఎంపీపీ తొలగింపు

**జూపాడుబంగ్లా,ఫిబ్రవరి 26 , ప్రభాతవార్త :**
జూపాడుబంగ్లా ఎంపీపీ సువర్ణమ్మను పదవి నుంచి తొలగించాలని గురువారం పంచాయితీ రాజ్ శాఖ ఛీఫ్ సెక్రటరి నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎంపిపి పై అవిశ్వాస తీర్మాన సమావేశం ఆర్డీఓ నాగజ్యోతి ఆధ్వర్యంలో జనవరి 31 తేదిన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్‌లోని మొత్తం 9 మంది ఎంపిటిసీలలో 7 మంది సభ్యులు సువర్ణమ్మను పదవి నుంచి తొలగించాలని చేతులెత్తి మద్దతు ప్రకటించారు. ఈ నివేధికను ఆర్డీఓ పంచాయితీ రాజ్ ఛీఫ్ సెక్రటరీకి పంపడం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా పంచాయితీ రాజ్ చట్టం 1994లోని సెక్షన్ 24 లోని సబ్-సెక్షన్(1) ద్వారా ఉండబడి అధికారాల ఆధారంగా ఎంపిపిని పదవి నుంచి తొలగిస్తూ జిఓ ఎంఎస్ నెంబరు 200, పంచాయితీరాజ్, గ్రామీణాబివ ృద్ధి విభాగం ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపిడిఓ గోపిక ృష్ణ తెలిపారు.

# సుగాలిమెట్టలో వృద్ధురాలి ఇంట్లో చోరీ

**నంద్యాల, పిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి :**



సుగాలిమెట్టలో గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోరి జరిగింది. గ్రామానికి చెందిన బుజ్జిబాయి అనే గిరిజన మహిళ ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఇంట్లోకి చొరవబడి దుప్తులను చెల్లా చెదరు చేసి దొంగతనకుయపాల్పడినట్లు అమె పోలీసులకు పిర్యాదు చేశారు. ఇంట్లో ఉన్న భీరువాను పగులగొట్ల అందులో ఉన్న రూ 2లక్షలు నగదును 2తులాలబంగారు చైను అపహరించుకునిపోయారు. పాణ్యం పోలీసుకు ఫిర్యాదు చేయడము వారు రంగ ప్రవేషము చేసి క్లూటీంతో దర్యాప్తు చేపట్టారు.

# అబ్దులాపురంలో వివాహిత ఆత్మహత్య

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని అబ్దులాపురం గ్రామానికి చెందిన జూటూరు హనుమంతు భార్య పుష్పావతి (40) బుధవారం రాత్రి 11 గంటలకు వరిపంటకు ఉపయోగించే పెస్టిసైడ్ మందులు తాగి అపస్మారక స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు ప్రాధమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు అనంతపురంకు తరలించగా అక్కడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున జూటూరు పుష్పావతి మృతిచెందారు. మృతురాలి తల్లి శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.



# అధికారుల నిర్లక్ష్యం.. రైతుల పాలిట శాపం

**– నెలరోజుల్లో తెలుగుగంగ కాల్వకు రెండు గండ్లు**

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**
తెలుగుగంగ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా బట్టబయలౌతుంది ఇందుకు సాక్ష్యం. నెలరోజుల్లోనే తెలుగుగంగ కాల్వకు రెండు గండ్లుపడడమే 20 రోజుల క్రితం ఐదవ బ్లాక్ వద్ద తెలుగుగంగ ప్రధాన కాల్వకు గండిపడిన విషయం విధితమే. ఆరోజు నుండి తెలుగు గంగ ప్రధాన కాల్వ వెంట తెలుగుగంగ అధికారులు కట్ట వెంట పర్యవేక్షణ చేయాల్సి ఉంది కానీ వారు పట్టించుకోకపోవడంతో గురువారం తెల్లవారుజామున అదే తెలుగుగంగ కాల్వ నాల్గవ బ్లాక వద్ద మరో భారీ గండి పడడంతో జీసీ పాలె ం, లింగాపురం చెరువులకు వరదనీరు పోట్టెత్తింది. దీంతో చాల ఎకరాల్లో వరిపంట నీటమునిగింది. తెలుగుగంగ కాల్వకు వరుసగా గండ్లు పడడంతో అయా గ్రామాల రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం



తెలుగుగంగ ప్రధాన కాల్వ వెంట సాగునీరు తక్కువ మోతాదులో ఉంది కాబట్టి ప్రమాదం అంతగా లేదు, సాగునీటి ప్రభావం ఎక్కువ ఉంటే ఇలా గండ్ల మీద గండ్లు పడితే గ్రామాలు ముంచేత్తే ప్రమాదం ఉంది. ఒక గండిపడినప్పుడు అధికారులు అప్రమత్తయి మరో ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు ఈసుకోవాల్సిన అవసరం ఉన్నా తెలుగుగంగ అధికారులు మాత్రం ఏసీ గదులకే పరిమితమై పర్యవేక్షణ మరిచారు. దీనిపై అయా గ్రామాల రైతులు తెలుగుగంగ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం తెల్లవారుజామున పడిన గండి విషయం నంద్యాల జిల్లా కలెక్టర్‌కు తెలియజేయడంతో కలెక్టర్ రాజకుమారి అదేశాలతో హుటాహుటిన తెలుగుగంగ అధికారులు బండిఆత్మకూరు పంచాయితీ అధికారులు గండిపడిన ప్రదేశాన్ని చేరుకొని గండిని పూడ్చేపనుల్లో పాల్గొన్నారు. ఇదే ప్రధానకాల్వ వెంట మరో రెండు మూడో చోట్ల గండ్లు పడే అవకాశం ఉందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలుగుగంగ అధికాలరు ఏసీ గదులను వదలి తెలుగు గంగ ప్రధాన కాల్వ వెంట పర్యవేక్షణ చేసి ప్రమాదాన్ని అరికట్టెవిధంగా చర్యలు తీసుకోవాలని అయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# నీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వర్తించాలి



**– ప్రతిరోజు తాగునీటి నాణ్యత తనిఖీచేయాలి**
**– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**
తాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడానికి ఇంజనీరింగ్ విభాగ అధికారులు, సచివాలయ, తాగునీటి సరఫరా విభాగ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులతో పాటు జూమ్ ద్వారా అమినిటీస్ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అతిసారం ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రతిరోజు ఉదయం అన్ని సచివాలయల పరిధిలో అమినిటీస్ కార్యదర్శులు, తాగునీటి సరఫరా సిబ్బంది సంయుక్తంగా క్లోరిన్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతి 15 రోజులకొకసారి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని ఆర్‌సి రిజిష్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని అదేశించారు. పైప్‌లైన్ లీకేజిలను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. డ్రైనేజి కాలువల్లో ఉన్న పైపులైన్ల తొలగింపులో జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. గృహాల వద్ద సైతం డ్రైనేజి కాల్వల్లో పైపులైన్ లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రజల్లో తిరిగితేనే సమస్యలు స్పష్టంగా తెలుసుకుంటామని ఏఈలు, డీఈలు, అమినిటీస్ కార్యదర్శులతో కలిసి ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. తాగునీటి కొళాయి చార్జీల వసూలును వేగవంతం చేయాలని నిధుల లభ్యతను బట్టి గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎస్‌ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్‌రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు పవన్‌కుమార్‌రెడ్డి, నరేష్, కృష్ణలత, శ్రీనివాస్, సూపరింటెండెంట్ మంజూర్‌బాషా, ఏఈలు జానార్ధన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండి గిరిక పందాలలో.. ఎంఈవో అతి ఉత్సాహం

**– విధులకు ఢుమ్మా..విందులకు హాజరు**
**– ప్రభుత్వ కార్యాలయంలో విందు ఏర్పాటు**
**– పట్టించుకోని జిల్లా అధికారులు**

**నందవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థ కోసం లక్షల కోట్లు వెచ్చించి ప్రభుత్వ ఉద్యోగులను ఏర్పాటు చేసింది. అందుకు విద్యావ్యవస్థ కోసం ఉపాధ్యాయులతో పాటు ప్రతి మండలానికి మండల విద్యాధికారిని నియమించడం జరిగింది. అయితే మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో శ్రీకోటేశ్వరీమాత దేవర ఉత్సవాలను పురస్కరించుకొని బండిగిరిక పందాలను గ్రామప్రజలు, అధికార పార్టీ నాయకులు ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూ విధులు నిర్వహించాల్సిన మండల విద్యాధికారి గోవింద విధుల కంటే అతిఉత్సాహంగా బండిగిరిక పందాలలో పాల్గొనడం గమనార్హం. విద్యావ్యవస్థ పరిశీలించాల్సిన విద్యాధికారి సుమారు మధ్యాహ్నసమయంలో ప్రభుత్వ కార్యాలయంలో అధికార పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొని విధులకు ధుమ్మా కొట్టారు. ఏవరైనా మండల విద్యాధికారి కార్యాలయానికి వస్తే పలు పాఠశాలల నిమిత్తమై వెళ్లారని అక్కడున్నటువంటి అధికారులు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయం ప్రజాసేవకే వాడుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు పలుమార్లు తెలుపుతుంటే కొందరు అధికార పార్టీ నాయకుడని ప్రభుత్వ కార్యాలయంలో విందు ఏర్పాటు చేయడం హాస స్పదం. ఇప్పటికైనా నందవరం మండలంలో జరుగుతన్న పరిణామాలపై జిల్లా కలెక్టర్ చొరవ



తీసుకొని అక్కడ హాజరైనటువంటి మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి.
విద్యాధికారి గోవింద వివరణః బండి గిరిక పందాలు విషయమై స్థానిక మండల విద్యాధికారి గోవిందును వార్తప్రతినిధి వివరణ కోరగా నేను మండలంలోని ఉత్తమమైన ఉన్నత ప్రభుత్వ అధికారిని మీరు ఏదైనా రాసుకో, ఏవరికైనా చెప్పుకో, నేను చూస్తా అని ఎగతాళిగా సమాధానంతో కార్యాలయం నుండి వెళ్లిపోయారు.

# కలుషితం కానున్న.. కుందు..కేసి..!?

**: మృత్యువాత పడనున్న మత్స్య సంపద**
**: గత ఏడాది కుందులో మొత్తం చేపలు మృత్యువాత**
**: రెండు జిల్లాల నిత్య అవసరాలకు సాగునీటికి కుందునే ఆధారం**



**నంద్యాల, పిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాలలో స్పీడ్ ప్రాసింగ్‌యాసిడ్ దెబ్బకు కుందూనది కలుషితము కానుందని తెలుస్తోంది. కుందూ నది అదారముతో రెండు జిల్లాలోని ప్రజల నిత్యవసర వాడకమునకు అలాగే సాగు నీటి ఉపయోగపడుతుంది. స్పీడ్ ప్రాసింగ్ చేసిన యాసిడ్ ఇందులో కలిపితే మనుషులు రోగాలుబారిన పడటమే కాకుండా పొలాలు కూడా పాడైయే ప్రమాదము ఉంది. నంద్యాలో ప్రతి అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా యాసిడ్ కుందూలో కలుపుతన్నారనే ప్రజలు అంటున్నారు. నంద్యాల స్పీడ్ ప్రాసింగ్‌కు పెట్టింది పేరు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ స్పీడ్ ప్రాసింగ్ కేంద్రాలకు లైసెన్సులు లేక పోవడముతో నంద్యాల పట్టణంలో స్పీడ్ ప్రాసింగ్ కేంద్రాలను రెండు రాష్ట్రాలు అశ్రయించాయి దీనితో ఇక్కడ మూడు నెలల పాటు స్పీడు ప్రాసింగ్ చేసిన పిదప ఇందులో కలిపే యాసిడ్‌ను కుందూ నదిలో కలుపుతున్నారనే అరోపనలు ఉన్నాయి. ఈ యాసిడ్ వల్ల కలిపిన నీటి వల్ల పొలాలు బీడు భూములుగా మారే అవకాశము ఉంది. అలాగే మనుషులు వీటిని స్నానాలు, అలాగే పశువులకు వాడితే దురదలు పుట్టుతాయిన గతంలోనే చెప్పారు. దీనికి తోడు కుందూ అదారముగా రెండు జిల్లాలో వేలాది ఎకరాల్లో రైతుతు పత్తి వరి, మిరప, ఇతర పంటలను పండిస్తున్నారు. అలాగే కుందులోని చేపల అదారములో చాల ఖమంది మత్సకారులు వేసవి కాలంలో వలలు వేసి అందులో చేపలు పట్టుకుని జీవనము సాగిస్తున్నారు. ఈ యాసిడ్ ఇందులో కుందూలోకలిస్తే అందులో ఉన్న మత్స సంపద మొత్తం మృత్యువాతన పడే అవకాశము ఉందని తెలుస్తోంది. గత ఏడాది ఇలాగే యాసిడ్ కుందూ గుట్టుచప్పుడు కాకుండా కలుపడముతో మొత్తం చేపలన్నీ మృత్యువువాతన పడ్డాయి. దీనివల్ల మత్సకారులు రోడ్డున పడ్డారు. రాత్రి సమయాల్లో ఈ యాసిడ్‌ను స్పీడ్ ప్రాసింగ్ యూనిట్లనుండి తీసుకుని వచ్చిన కుందులో కెసి కెనాల్ కలుపుతున్నారని ప్రజలు అంటున్నారు.కొందరు అదికారులు యూనిట్ యజామానులు చెల్లించే కాసులకు కక్కుర్తి వారికి వత్తాసు పలుకుతుండటముతో వారు రాత్రి వెళ ఈ యాసిడ్‌ను ఇలా కుందూలో కలిపి మనుషులను,పొలాలను ,అలాగే చేపలను పాడు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి నిజాయితికి నిలువుటద్దమైన కలెక్టరు గారు ఈ యూనిట్లనుండి యాసిడ్ కుందులో కెసి కలువ కుండా మీరైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష..

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**



ఉలిందకొండ పి.ఎస్. క్రైమ్ నెం. 76/2016, సెక్షన్లు 302, 201, 379 ఆర్/డబ్ల్యూ 109 ఐపీసీ ప్రకారం నమోదు చేయబడిన కేసులో, ఫిర్యాదుదారుడు ముల్లా ముర్తుజావలి, వయసు 40 సంవత్సరాలు, వీఆర్వో, ఉలిందకొండ గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా గూడూరు గ్రామానికి చెందిన 8 సంవత్సరాల బాలిక బోయ లక్ష్మి హత్యకు గురైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో నిందితులు: ఏ1. బోయ గిద్దయ్య సంతెన్న, వయసు 60 సంవత్సరాలు, ఎర్రకత్వ గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా. ఏ2. బోయ తలారి రంగడు, వయసు 35 సంవత్సరాలు, గూడూరు గ్రామం మండలం, కర్నూలు జిల్లా.దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు విచారణ చేపట్టారు . అనంతరం కర్నూలు 1వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి పి. కమల దేవి తీర్పు వెలువరించారు.కోర్టు తీర్పు ప్రకారం నిందితుడు ఏ1 బోయ గిద్దయ్య సంతెన్న ను సంబంధిత నేరంలో దోషిగా నిర్ధారించి, జీవిత ఖైదు, శిక్షతో పాటు రూ. 7,000/ జరిమానా విధించగా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 2 నెలల 15 రోజులు సాదారన కారాగార శిక్ష విధించారు.నిందితుడు ఏ2 బోయ తలారి రంగడు ను సాక్ష్యాల లోపం కారణంగా విముక్తి కల్పించారు.ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి కర్నూలు రూరల్ సి.ఐ పి. నాగరాజు యాదవ్, పై అధికారుల ఉత్తర్వుల మేరకు కోర్టు నందు ముద్దాయికి శిక్ష పడుటకు కృషి చేసిన కర్నూలు రూరల్ సి.ఐ యం. చంద్రబాబు నాయుడు కు, ఉలిందకొండ ఎస్సై ధనుంజయ కు, 1వ ఏ డి జె పి పి సరళ దేవి ను, కోర్టు కానిస్టేబుల్ లను జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**
యువత వ్యాపారం రంగంలో రాణించి దేశ ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలని రాయలసీమ యూనివరి ్సటి వీసీ, క్లస్టర్ యూనివర్సిటి వీసీ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. గురువారం రాయలసీమ క్లస్టర్ యూనివరి ్సటి విద్యార్థులకు సిల్వర్ జూబ్లి అడిటోరియంలో ఏఐసి-సిసిఎంబి, హైదరాబాద్ గ్రాన్ టొరిసో ్మ2.0 సంయుక్త ఆధ్వర ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వీసి సీసీఎంబి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో వీసీ ఆచార్య వెంకటబసవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి వున్న నూతన అవిస్కరణలు ఆలోచనలను ప్రోత్సహించడానికి అటల్ ఇక్యూబేషన్ సెంటర్స్ సంజీవనిలాగ ఉపయోగపడి తగిన ప్రోత్సహాన్ని కలిగిస్తాయన్నారు. ఈసందర్భంగా సీసీఎంబి టీమ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటికి ఒక పారి శ్రామికవేత్త అనే కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యార్థులు నూతన అవిస్కరణ దిశగా తమ అలోచనలు కొనసాగించాలని సూచించారు. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సిసిఎంబి కార్పొరేట్ రిలేషన్స్ హెడ్ మార ంపల్లి రితిక మాట్లాడుతూ ప్రభుత్వ యూనివరి ్సటిల్లో చదివే విద్యార్థులకు నూతన అలోచనలు పెంపొందించడానికి సీసీఎంబి అధ్వర్యంలో అటల్ ఇంక్యూబేషన్ సెంటర్ ద్వారా వారి అలోచనలు దేశ ప్రగతికి ఉపయోగపడేరితిగా మార్చడానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాయలసీమ, క్లస్టర్ యూనివరి ్సటి రిజిస్టర్‌లు డా.విజయ్‌కుమార్ నాయుడు, డా.జి శ్రీనివాస్, సిసిఎంబి సిబ్బంది కస్తూరి, జెరుసా తేజేశ్వసి సంతోషి, దివ్యరాజ్‌కుమార్, మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైలును తనిఖీ చేసిన జడ్జి..

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;**
ఆదోని పట్టణంలోని సబ్‌జైలును గురువారం 1వ అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ సుభాష్ తనిఖీ చేశారు. జైలులోని బరాక్స్, కిచెన్, రేషన్ స్టోర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ముద్దాయిల భోజనాలు, వసతులు ఎలా ఉన్నాయని ముద్దాయిలను అడిగి తెలుసకున్నారు. ఉచిత న్యాయవాది కలి ్పంచే వెసులుబాటు ఉందని, ఎవరికైనా ఆర్థిక స్థోమతలేని వారు ఉంటే వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తామని ముద్దాయిలకు తెలియజేశారు. ముద్దాయిలు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, కారాగార సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

